# డా. బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం-శ్రీకాకుళం

(Accredited with NAAC 'B' Grade, UGC-12(B) Status, 2(F) Certified and ISO 9001:2015)

# Dr.BRAU News Recap

(Bi-Lingual In - House Journal)

ESTD.2008



ETCHERLA - SRIKAKULAM, (A.P.) INDIA-532410 **MARCH, 2024** Tel.No.08942-240900, www.brau.edu.in



1

## వేడుకగా మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈ ఏడాది వేడుకగా జరిగింది. ఉద్యోగినిలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళా సాధికారికతను, మహిళా శక్తిను చాటిచెప్పారు. యూనివర్శిటీతో పాటు పలు వేదికల్లో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో డా.బి.ఆర్. అంబేద్కర్ యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని ముఖ్యఅతిధిగా ప్రసంగించారు. నేటి మహిళ, అన్ని రంగాల ప్రగతిలోనూ ముఖ్య భూమిక పోషిస్తున్నారని, వారిని మరింతగా ప్రోత్సహిస్తే ప్రపంచ అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని మరింతగా చూడవచ్చునని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.



2

డా. బిఆర్ఏయూలో మార్చి 13న జరిగిన మహిళా దినోత్సవంలో పాల్గొని వర్శిటీ వీసీ మాట్లాడారు. మహిళా అభ్యున్నతికి, వారి సంక్షేమానికి యునెస్కో సూచించిన సూత్రాలను, ఆలోచనలను అమలు చేసినట్లయితే వారికి మరింత రక్షణతో - **తరువాయి 2లో**

జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం పట్టణంలో మార్చి 7వ తేదీన జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో వీసీ ఆచార్య కె.ఆర్.రజని మాట్లాడారు. స్త్రీ అభివృద్ధి ద్వారే దేశ ప్రగతి ఆధారపడి ఉంటుందన్నారు. జిల్లా ఎస్పీ జిఆర్.రాధిక, నగరపాలక సంస్థ కమిషనర్ తమీమా అన్సారియా ఐసిడీఎస్ పీడీ బి.శాంతి శ్రీ, కేంద్ర మాజీ మంత్రి డా.కె.కృపారాణి, వివిధ శాఖల అధికారులు, పలు అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన సీపీడీఓలు, సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.



## VC Greets..

Prof. K.R. Rajani, Vice Chancellor of Dr.B.R. Ambedkar University is at the forefront of advocating for the institutional development and financial stability. She had a meeting with K. Syamala Rao, Principal Secretary of Higher Education, Government of Andhra Pradesh in Amaravati on March 4, 2024.

During the meeting, Vice Chancellor Prof. K.R. Rajani extended warm greetings to the Principal Secretary and presents a memorandum on university developments and financial needs. She emphasized the need to release pending grants. She explained about the financial position of the University and asked to allocate substantial sum of Rs.15 crores earmarked for the university's operations.

In response to the Vice Chancellor plea the Principal Secretary assures her unwavering commitment to promptly address the issue, pledging swift action to rectify the funding shortfall and mitigate the university's financial challenges.

Furthermore, Vice Chancellor Prof K.R.Rajani actively participates in the Andhra Pradesh Higher Education Planning Board (APHEPB) meeting organized by the APSCHE in Amaravati.

## New Appointments





Dr.B.R. Ambedkar University Vice Chancellor Prof K.R. Rajani recently appointed Prof. Biddaka Addai as Rector and Prof. Peela Sujatha as the Registrar of the University. On this occasion she offered her wishes asked to extend their best services for University development. She told that Dr BRAU is budding institution to improve its academic standards on par with national universities.

Prof.Biddaka Addai, assumes the charge as Rector of Dr BRAU, SKLM. Prior to this assignment he served as the university's Registrar, Dean- Academic affairs, Dean- UG & PG examinations, Dean - Sports, Dean - CDC, and Chief Warden University Hostels ect. He started his career as a research assistant in the Economics department in 1994. He became a professor in Economics in the year 2012. The state government recognised his services and gave the best teacher award in 2015. He also served as a member University executive council.

Prof.Peela Sujatha assumes the charge as Registrar, Dr BRAU, SKLM. She is the first women Registrar for this upcoming **(Continue on 2nd page)**




## Vibrant Vista for Young Minds

Dr. B.R. Ambedkar University college of Engineering organized "Vibrant Vista - 2024" fest on March 5th and 6th to promote foster culture of innovation and entrepreneurship, encouraging students to think beyond boundaries and create solutions that address real-world challenges.

As part of Vibrant Vista **(Continue on 2nd page)**

# Vibrant Vista for Young Minds



(Continued from 1st page)

2024, the organisers conducted many activities with immense significance in nurturing the skills and talents of engineering students. The students gained the knowledge in paper presentations, project expos and web designing. The activity showcases intellect, creativity, and problem-solving abilities. Vibrant Vista events serve as catalysts for their holistic development, preparing them to face the challenges of the modern world and contribute meaningfully to society. The Sports and dance activities were also organized in this fest to enhance the energy levels among youth.

Many opportunities are available for engineering students at global level, the Engineering students need to mould themselves to face global competition and achieve their goals, said Prof. K.R. Rajani, Vice Chancellor, Dr. B.R. Ambedkar Univerity, Srikakulam. They must focus on carrier opportunities, she added. The Engineering students must enrich with new talents to get the global placements said GedalaSrinuBabu, CEO, Pulses group. He suggested that every individual must play a multi-talented role in global competition. University higher officials Prof. B.Addai, Prof. P.Sujata, Dr.Ch.Rajasekar Rao, Dr.S.Udaya Bhaskar also participated in this event.

# New Appointments

(Continued from 1st page)

University. Prior to this assignment Prof. P. Sujatha started her academic journey in the Biotechnology department in 2010. The government of Andhra Pradesh presented the best teacher award in year 2018. Furthermore she also received the best researcher award from Dr.BRAU in 2022. In her academic career, Prof.Sujatha has served in different capacities in the university. She served as member, University executive council, Principal, College of Science, In-charge Principal, College of Engineering, Coordinator, IQAC and NAAC, Dean-CDC, and Dean-sports. On this occasion University teaching and non-teaching staff offered their best wishes and greeting to Prof .B.Addai and Prof. P. Sujatha.

# వేడుకగా మహిళా దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

కూడిన భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కీలకోపన్యాసం చేసిన ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలకు విద్యావకాశాలు కల్పించిన నాడే వారు సామాజిక, ఆర్థిక, రాజకీయ సాధికారికత సాధించిడానికి వీలవుతుందన్నారు. గౌరవ అతిథిలుగా వర్శిటీ రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, ప్రత్యేక అతిథిలుగా వర్శిటీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డా. ఎస్.ఉదయ్‌భాస్కర్, డా. సిహెచ్. రాజశేఖరరావు, వర్శిటీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

జెన్‌టియు (గురజాడ - విజయ నగరం)లో మార్చి 12వ తేదీన జరిగిన ప్రపంచ మహిళా దినోత్సవంలో డా. బిఆర్‌ఏయూ వీసీ ఆచార్య కె.ఆర్.రజని పాల్గొన్నారు. జెన్‌టియు-జివి వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.వెంకట సుబ్బయ్య, రిజిస్ట్రార్ ఆచార్య జి.జయసుమ తదితరులు మాట్లాడారు. అధ్యాపకులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆత్మవిశ్వాసంతో ముందుకు ఎదగాలని వీసీ ఆచార్య కె.ఆర్.రజని అభిప్రాయపడ్డారు. శ్రీకాకుళం పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో మార్చి 7వ తేదీన జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో వీసీ మాట్లాడారు. కళాశాల







ప్రిన్సిపాల్ డా. పి.సురేఖ, గ్రీన్‌సిటీ అధ్యక్షురాలు బి.వరలక్ష్మి, జెసీఐ ఛైర్మన్ పి.మధుబాబు, జెసీఐ ప్రతినిధులు లక్ష్మణ్, విజయలక్ష్మి, శ్యామల తదితరులు మాట్లాడారు.

శక్తి ఎంపవరింగ్ ఉమెన్ అసోసియేషన్ (సేవ), శ్రీ ప్రగతి మహిళా మండలి కుటంబ, సలహా కేంద్రలు సంయుక్తంగా శ్రీకాకుళం పట్టణంలోని ప్రభుత్వ మహిళల డిగ్రీ కళాశాలలో మార్చి 7వ తేదీన నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో వీసీ పాల్గొన్నారు. సృష్టికి మూలం మహిళేనని, మహిళా శక్తి ఈ సమాజానికి అతిపెద్ద అండ అని ఈ సందర్భంగా అన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ తమీమా అన్సారియా, కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.సూర్యచంద్రరావు, సేవా అధ్యక్షురాలు పైడి రజని, శ్రీ ప్రగతి మహిళా మండల అధ్యక్షురాలు కోట సావిత్రమ్మ తదితరులు మాట్లాడారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనపరిచిన 52 మంది మహిళలకు ఈ సందర్భంగా నిర్వాహుకులు సత్కరించారు.




# "ధార్మిక విజ్ఞాన పరిణామం" పై ప్రత్యేక సెమినార్



డా.బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజినికు తన మాతృవిభాగమైన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఫిలాసఫీ & రెలీజియస్ స్టడీస్ శాఖ ఘనంగా సత్కరించింది. ఈ విభాగం మరియు బెంగుళూర్- ఏసిటియస్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ (ACTS) సంయుక్త నిర్వహణలో "ధార్మిక విజ్ఞాన పరిణామం: ప్రాచీన సంప్రదాయాలపై ఆధునిక దృక్పథాలు" అనే అంశంపై 27, 28 తేదీలలో జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య రజినీను ఈ విభాగం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులతో పాటు అతిథిలు శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సదస్సు ప్రారంభ సమావేశంలో, ఆచార్య కె.ఆర్.రజిని కీలకోపన్యాసం చేశారు. మానవ సమాజంలో మత విశ్వాసాలకంటే మానవతా దృక్పథం నెలకొల్పవలసిన ఆవశ్యకత ఉందన్నారు. మనిషి మనిషికు మధ్య మతం అడ్డుగోడగా ఉండకూడదని, సర్వ మతాల సారాంశం తోటివారిని ప్రేమించడమే నేర్పాయన్నారు. నేడు మనిషి, మతఘర్షణలకు పాల్పడుతూ సమాజాన్ని మనః శాంతి లేకుండా చేస్తున్నాడని, దీనిని అందరూ ముక్తి కంఠంతో ఖండించవలసిన అవసరం ఉందన్నారు. తన పూర్వ విభాగం తనకు చేసిన సత్కారం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. బెంగుళూర్ ఏసిటియస్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ సిఈఓ సంతోష్ జ్ఞానకణ్ ప్రసంగిస్తూ తన తండ్రి నెలకొల్పిన యాక్ట్స్ అకాడమీ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుందని ఈ క్రమంలో తమ అకాడమీ ఆంధ్ర యూనివర్శిటీతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులలో పరిశోధనా సామర్థ్యం పెంపొందు తుందన్నారు. ఫిలాసఫీ శాఖాధిపతి ఆచార్య వానపల్లి వెంకట్రావు అధ్యక్షత వహించిన ప్రారంభ సమావేశంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య యం.జేమ్స్ స్టీఫెన్, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆర్ట్స్ & కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు, బ్రిగామ్ యంగ్ యూనివర్శటీ (USA) ఆంత్రోపాలజీ ప్రొఫెసర్ ఆచార్య చార్లెస్ విలియం నికోలస్, ఫిలాసఫీ విభాగం సీనియర్ ఆచార్యులు యం.వి. కృష్ణయ్య, బెంగుళూర్ ఏసిటియస్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డా.రాజేష్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ పూర్వ కులపతి ఆచార్య జార్జి విక్టర్, ఫిలాసఫీ విభాగం బోర్డు అఫ్ స్టడీస్ ఛైర్మన్ డా.బూసి వెంకటస్వామి, ఉత్కళ్ యూనివర్సిటీ నుండి ఆచార్య నందిని మిశ్రా, విక్రమ్ దేవ్ యూనివర్సిటీ-జైపూర్ నుండి ఆచార్య లక్ష్మణ్ పాత్రో,రమాదేవి మహిళా యూనివర్సిటీ-కటక్ నుండి శ్రీ మతి కళ్యాణి సారంగీ, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ-తిరుపతి నుండి ఆచార్య పి.రామకృష్ణ చౌదరి, మహారాజ కళాశాల- విజయనగరం నుండి తత్త్వ శాస్త్ర విభాగాధిపతి డా.జి మాధవరావు, చరిత్ర విభాగాధిపతి శ్రీ జె.వి. రమణ, డా ఎం.ప్రసాద్, డా ద్రాక్షాయిణి, డా.కళ్యాణి, రాజధమ్మా, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం న్యాయ విభాగంలో 'ఫ్రెషర్స్ డే' కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజిని మాట్లాడుతూ న్యాయవిద్య పూర్తి చేసిన తర్వాత ఎంచుకున్న కెరిర్‌లో నిజాయితీగా, సమాజానికు ఉపయోగపడేలా వ్యవహరించి న్యాయ వ్యవస్థకు, విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విలువలుతో కూడిన జీవితాన్ని కొనసాగించి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టర్ మరియు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి. అడ్డయ్య, రిజిస్ట్రార్ ఆచార్య పి. సుజాత, న్యాయ విభాగాధిపతి డా.వై. రాజేంద్రప్రసాద్ తదితరులు మాట్లాడారు. న్యాయ విభాగపు అధ్యాపకులు. డా. జె.కె.ఎల్. సుజాత, డా. జి.జయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, వి.సి.ఆచార్య కె.ఆర్. రజినిని న్యాయ విభాగపు అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

# For awareness..

## సైబర్ నేరాలు కట్టడిపై... 1

సైబర్ నేరాలపై అవగాహన, అప్రమత్తతతోనే వాటి కట్టడి సాధ్యమని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్. రజని పేర్కొన్నారు. అడ్వకేట్స్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆశ్రా) సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సైబర్ నేరాలు నియంత్రణ అనే అంశంపై యూనివర్సిటీలో నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఆధునిక సాంకేతికత అనేది విద్య, వైద్యం, బ్యాంకింగ్, వాణిజ్యం వంటి ఎన్నో రంగాలకు కీలకంగా మారి, జీవనాన్ని సులభతరం చేశాయని.... మరో వైపు అదే సాంకేతికను ఉపయోగించి సైబర్ మోసగాళ్లు పంజా విసురుతూ భారీ నష్టాలకు కారణం అవుతున్నారని అన్నారు. సైబర్ భద్రతకు విసురుతున్న సవాళ్లు గుర్తించి వాటికి పరిష్కారం కనుగొనడానికి పట్టే సమయంలోనే జరగరాని నష్టం జరిగిపోతుందని, విద్యార్థి దశనుండే వీటిపై అవగాహన ద్వారా నియంత్రణ సాధ్యమని అభిప్రాయ పడ్డారు. ఆధునిక కాలంలో ఇంటర్నెట్ లేనిదే ఏ పని ముందుకు సాగడం లేదని సైబర్ దాడులు ఎలా



జరుగుతాయి, ఎలా గుర్తించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎవరికి ఫిర్యాదు చెయ్యాలి అన్న విషయాలు విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలన్నారు. సామాజిక బాధ్యతగా ఆశ్రా నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమాలను అభినందించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ అక్కిరెడ్డి శ్రీనివాసరావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. సైబర్ సెల్ సిఐ ఎల్. శ్రీను ఆన్‌లైన్ మోసాలు ట్రాప్స్, జాగ్రత్తలు వివరించారు. బాధితులు 1930 నెంబర్‌కు ఫోన్ చెయ్యాలని సూచించారు. సీనియర్ న్యాయవాది ఇందిరా ప్రసాద్, సైబర్ చట్టాలయ సమాచారం విద్యార్థులకు వివరించారు. ఆశ్రా అధ్యక్షులు డాక్టర్ గంజి ఇజ్రా అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో న్యాయవాది, ఆశ్రా సభ్యులు కట్టా పార్థ సారథి స్వాగతోపన్యాసము చెయ్యగా ఆశ్రా సభ్యులు రవికుమార్ వందన సమర్పణ చేశారు. ఈ సదస్సులో లా విభాగం అధ్యాపకులు డా. వై రాజేంద్ర ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ కొంక్యాణ వేణుగోపాల్ ఆశ్రా సభ్యులు గజపతి జ్యోతి ఫ్రెడ్రిక్, అనిల్ రాజ్, కొంక్యాణ మురళీధర్, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.




## గ్లాకోమా వ్యాధిపై... 3

ప్రజలను అంధత్వం వైపు తీసుకెళ్లే గ్లాకోమా వ్యాధి భారత్‌లో, రోజు రోజుకూ వేగంగా విస్తరిస్తుందని గీతం వైద్య శాస్త్ర పరిశోధన సంస్థ(విశాఖ)కు చెందిన నేత్ర వైద్య అధ్యాపకురాలు ప్రొఫెసర్ పి.వీణా బెన్ స్వరూప్ అన్నారు. ఆసియాలో చైనా, భారత్ దేశ ప్రజలు అధికంగా ఈ వ్యాధి బారిన పడుతున్నారన్నారు. గ్లాకోమా నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా ఈ వ్యాధిపై డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వ విద్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య వక్తగా హాజరైన ప్రొఫెసర్ వీణా బెన్ స్వరూప్, గ్లాకోమా రావడానికి కారణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. భారత్‌లో ఏటా పన్నెండు మిలియన్ల ప్రజలు ఈ వ్యాధికు గురి అవు తున్నారన్నారు. 40 సంవత్సరాలు తర్వాత అధికంగా ఇవి బయిట పడతాయని, ప్రతి ఒక్కరు క్రమం తప్ప కుండా వైద్యపరీక్షలు చేయించు కోవాలని సూచించారు. మైనస్ పవర్ ఉన్నవారు ఖచ్చితంగా కంటి వైద్యుల సలహాలను పాటించవలసి ఉంటుందన్నారు.

డా. బిఆర్ఏయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని మాట్లాడుతూ మనిషి జీవన పయనంలో నేత్రాలు ఎంతో ముఖ్యమని, వాటిని పరిరక్షించుకొని ఆరోగ్యంగా ఉండవలసిన బాధ్యత మనందరిదని అభిప్రాయ పడ్డారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, డా.కె స్వప్నవాహిని డా.ఎం.మధులత తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్లాకోమా క్యూఆర్ కోడ్‌కు సంబంధించిన ప్రత్యేక స్టాంప్ పత్రాన్ని వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని ఆవిష్కరించారు.

## దంత, నేత్ర సమస్యలపై... 2




డా. బిఆర్ఏయూ ఎన్ఎస్ఎస్ యూనిట్- 2 ఆధ్వర్యంలో ఎచ్చెర్ల మండలంలోని ధర్మవరం గ్రామంలో వారం రోజులు ప్రత్యేక శిబిరం నిర్వహించారు. దీనిలో భాగంగా పలు సామాజిక అంశాలుపై స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. దంత, నేత్ర వైద్య శిబిరాలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయా సమస్యలపై తీసుకోవలసిన జాగ్రత్తలను సంబంధిత వైద్య నిపుణులు డా. పైడి రేఖ, కె.అరుణ కుమారి, కె.సోమేశ్వరరావులు వివరించారు. శిబిరంలో భాగంగా నిర్వహించిన 'న్యాయ విజ్ఞాన సదస్సు'లో, సీనియర్ సివిల్ జడ్జి ఆర్. సన్యాసి నాయుడు, డా. బిఆర్ఏయూ లా విభాగపు అధ్యాపకురాలు డా.జె.కె.ఎల్ సుజాతలు, "మహిళా హక్కుల పరిరక్షణ" పై 'స్పందన' సేవా సంస్థ అధ్యక్షుడు పి. కృష్ణా రావులు మాట్లాడారు.

మార్చి 15న జరిగిన ఈ శిబిరం ముగింపు సమావేశంలో, డా. బిఆర్ఏయూ వైస్-ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజ ప్రగతిలో ప్రజలు, ముఖ్యంగా యువత భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమాల్లో వర్సిటీ ఎన్ఎస్ఎస్ కో - ఆర్డినేటర్ డా. ఎం. అనురాధ, డా.డి.తాతారావు, గ్రామ ప్రజాప్రతినిధులు, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## డా. బిఆర్ఏయూలో ఇంక్యుబేషన్ హబ్ ప్రారంభం

పరిశోధనా రంగంలో నూతన ఆవిష్కరణలకు డా. బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం వేదిక కావాలని వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్.రజని అన్నారు. వర్సిటీలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు బోధన, అధ్యయనాలకే పరిమితం కాకుండా పరిశోధనపై దృష్టి పెట్టాలన్నారు. సమాజానికి, దేశానికి ఉపయోగపడే విధంగా కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చే వారికోసం డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఇంక్యుబేషన్ హబ్ ఏర్పాటు చేసిందన్నారు. వర్సిటీలోని డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన 'ఇంక్యుబేషన్ హబ్' ను మార్చి 15వ తేదీన ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీతో చేసుకున్న ఎం.ఓ.యు.లో భాగంగా దీన్ని ఏర్పాటు చేశామని అన్నారు. సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారికి ఇది ఉపయోగ పడుతుందని అన్నారు. వర్సిటీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ప్రొఫెసర్ కె.ఆర్.రజని కోరారు.

వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత మాట్లాడుతూ వర్సిటీలో కొత్తగా అందుబాటులోకి



వచ్చిన ఈ సదుపాయాన్ని అధ్యాపకులు, విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. కొత్త భవనం అందు బాటులోకి వచ్చాక ఇంక్యుబేషన్ హబ్ సేవలను మరింత విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఉదయ భాస్కర్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రాజశేఖర రావు, వర్సిటీ ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ ఎన్.లోకేశ్వరి, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ డాక్టర్ కె.స్వప్నవాహిని, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. అనురాధ, డాక్టర్ యు. కావ్యజ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలు పరిశీలన :

డా. బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ మరియు అనుబంధ కళాశాలల పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలు మార్చి మొదటి, రెండు వారాల్లో కేంపస్ కేంద్రంగా జరిగాయి. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఈ పరీక్షలను నిర్వహిం చారు. ఆర్ట్స్, సైన్స్ విభాగాలలో పీజీ కోర్సులకు నిర్వహించిన పరీక్షలను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని పరిశీలించారు. ఈ పరీక్షల



మూల్యాంకాన్ని త్వరితగతిన పూర్తిచేసి ఫలితాలను వేగంగా విడుదల చేయాలని సంబంధిత వర్సిటీ సిబ్బందికి వీసీ సూచించారు.

## edx enrollement:



డా.బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం-శ్రీకాకుళం, రాష్ట్ర ఉన్నత విద్యా మండలితో కలిసి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన edx (ఎడాక్స్) కోర్సులు జిల్లాలోని డిగ్రీ మరియు పీజీ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత తెలిపారు. వర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్స్‌తో ఆన్‌లైన్ సమావేశం జరిగింది. ఈ కోర్సులకు నమోదు చేసుకున్న విద్యార్థులకు లాగిన్ సంబంధిత వివరాలు వారి ఈ-మెయిల్‌లకు పంపించడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ- మెయిల్‌లో ఉన్న లింకుని ఓపెన్ చేసి సుమారు 1500కు పైగా ఉన్న ఎడాక్స్ కోర్సుల్ని పొందవచ్చునని తెలిపారు

## Convergence Workshop :






Dr. BRAU hosted a one day workshop on 'Industry-Academia meets to promote Innovations' in collaboration with Thermo Fisher Scientific on 23 rd March, 2024. General Manager-South Asia of Thermo Fisher Scientific, Jaya Bharat Reddy (Mumbai) delivered the key note address. He opined that the innovative ideas and research required by industries should be done at the university level. Students and faculty must start with independent thoughts which will lead to victory. Vice-Chancellor Prof.K.R.Rajani said that the research being done by Thermo Fisher Scientific and their outcomes for the purpose of health and hygiene should be benefited to the nation.

In the Special sessions of workshop, the business development lead of Thermo Fisher Scientific Dr.Kalyana Chakraborthy (Bangalore) spoke on 'Molecular Solutions', Asst. technical manager Dr. Chanukya Nugur(Hyd) described 'the process of identifying specific proteins and other substances as antibodies by the properties. They also set up demonstration and awareness on "Thermo Fisher Scientific development" andmodern laboratory equipment at Science college premises.

On this occasion Vice Chancellor Prof. K.R.Rajani unveiled a new startup called 'Sunrise Bites' designed by Dr. N.Lokeswari. University Rector Prof. B.Addai, Registrar Prof. P.Sujatha, Convener of this program Prof. P.S.P. Dhanunjaya (AU), Co-Convenor Dr. N.Lokeswari, Dr. K.Swapna Vahini and others spoke. Principals of University colleges Dr. S.Uday Bhaskar, Dr. Ch.Raja Sekara Rao, faculty and students participated.

## Election Code:

దేశంలోని పార్లమెంట్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసింది. ఏడు విడతులుగా జరిగే ఈ ఎన్నికల ప్రక్రియ జూన్ 4వ తేదీ వరకూ కొనసాగనుంది. ఈ నేపద్యంలో ప్రభుత్వశాఖల ఉద్యోగుల మాదిరిగానే... యూనివర్శిటీ అధ్యాపకులకు, బోధనేతర సిబ్బందికు, కేంపస్ విద్యార్థులందరుకూ ఎన్నికల కోడ్ వర్తిస్తుంది. వర్శిటీలో ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న (Departments Days, Student Fest, Farewell Parties, Seminars, Conferences,etc.) జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి (జాయింట్ కలెక్టర్) అనుమతి తీసుకోవాలని డా.బిఆర్‌ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత తెలిపారు. అదేవిధంగా రాజకీయ పార్టీలు జరిపే ఎన్నికల ప్రచార కార్య క్రమాల్లో వర్శిటీ వర్గాలు పాల్గొన రాదని, ఎన్నికల కోడ్ ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలియజేశారు.

## ప్రవేశ పరీక్షల సమయం :

ఆంధ్రప్రదేశ్‌లోని సంప్రదాయ, సాంకేతిక విద్యాకోర్సులతో పాటు ఆయా విభాగాల్లోని రీసెర్చి సబ్జెకులకు ప్రవేశ పరీక్షలు(సెట్) తేదీలను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. అదేవిధంగా ఏపీసెట్ కోసం ఆంధ్ర విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ జారీ చేసింది. ఆయా పరీక్షల పూర్తి వివరాలకు cets.apsche.ap.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు. డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయంలోని కోర్సులకు సంబంధించిన సెట్‌ల వివరాలు తెలుసుకునేందుకు .....

1. **ఏపి లాసెట్-2024 :** ఈ ఏడాది ఎల్‌ఎల్‌బి (3 మరియు 5 ఏళ్లు), ఎల్‌ఎల్‌ఎం (2 ఏళ్లు)లో ప్రవేశానికిగాను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం(గుంటూరు) ప్రకటన జారీచేసింది. ఏప్రిల్ 25వ తేదీలోగా ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. జూన్ 9వ తేదీన ఈ ప్రవేశపరీక్ష నిర్వహించనున్నారు.

2. **ఏపి ఐసెట్-2024 :** ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఐసెట్ నోటిఫికేషన్‌ను శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం(అనంతపురం) విడుదల చేసింది. ఏప్రిల్ 7వ తేదీలోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. మే 6, 7 తేదీల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. ఫలితాలను జూన్ 20వ తేదీన విడుదల చేస్తారు.

3. **ఈఎపిసెట్-2024(ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు ఉమ్మడిగా) :** ఈ సెట్ కోసం నోటిఫికేషన్‌ను జెఎన్‌టియు-కాకినాడ జారీ చేసింది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరు తేదీ-ఏప్రిల్ 15. ఈ పరీక్షలను మే 18వ తేదీ నుంచి 22 వరకూ నిర్వహించనున్నారు.

4. **ఆర్‌సెట్-2024 :** డా.బిఆర్‌ఏయూతో పాటు రాష్ట్రంలోని వివిధ యూనివర్శిటీల్లోని విభాగాల్లో పరిశోధనా సీట్లు భర్తీకుగాను ఆర్‌సెట్-2024 ప్రవేశ ప్రకటనను శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం(తిరుపతి) జారీ చేసింది. సెట్‌కు దరఖాస్తుచేసుకునే గడువు ఈ నెల 19వ తేదీతో ముగిసింది. అయితే రెండు వేల రూపాయల అపరాధ రుసుముతో ఏప్రిల్ 3, ఐదు వేల రూపాయలతో ఏప్రిల్ 6వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మే 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకూ ఈ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారు. మే 20వ తేదీన ఫలితాలు వెల్లడించనున్నారు.

5. **ఏపి సెట్-2024 :** పీజీ పూర్తిచేసినవారు డిగ్రీ కళాశాలలు, యూనివర్శిటీల్లో పనిచేసేందుకు సంబంధించిన అర్హత పరీక్ష అయిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఏలిజిబులిటీ టెస్ట్ ప్రకటనను ఆంధ్రయూనివర్శిటీ జారీ చేసింది. దీనికి దరఖాస్తు చేసుకునేందుకు గడువు మార్చి 14వ తేదీతో ముగిసింది. అయితే అయిదు వేల రూపాయుల అపరాధరుసుంతో ఏప్రిల్ 5వ తేదీలోగా దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ పరీక్షలు విశాఖతో పాటు రాష్ట్రంలోని 8 కేంద్రాల్లో ఏప్రిల్ 28వ తేదీన జరగనున్నాయి.

## అవీ ఇవీ

1

**విద్యార్థిని ప్రతిభ :** కేంద్ర యువజన, క్రీడా వ్యవహారాల శాఖ నిర్వహించిన జాతీయ యువ పార్లమెంట్ ఫెస్టివల్- 2024లో పాల్గొని డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం విద్యార్థిని బమ్మిడి రంజిని ప్రతిభ కనపరిచింది. ఈ ఫెస్టివల్‌లో భాగంగా విద్యార్థులకు వేర్వేరుగా ఆన్‌లైన్ పోటీలను నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లాకు, స్థానిక నెహ్రు యువ కేంద్రం ఈ పోటీలకు పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించింది. వక్తృత్వ పోటీల కేటగిరిలో సుమారు ఆరవై మంది విద్యార్థులు ప్రసంగించగా డా. బిఆర్‌ఏయూకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగపు ఆఖరి సంవత్సరం విద్యార్థిని బమ్మిడి రంజిని ప్రథమ స్థానం సంపాదించింది. “మేకింగ్ ఇండియా – గ్లోబల్ లీడర్” అనే అంశంపై ప్రసంగించి మొదటి బహుమతికి ఎంపికయ్యారు. ఈ పోటీలో ఆమె కనపరిచిన ప్రతిభకు, డా. బీఆర్‌ఏయూ వైస్ -ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్. రజని ఇటీవల అభినందించారు. కాగా ఈ ఏడాది ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ ఫెరేడ్‌లో కూడా రంజిని, ఆంధ్ర ప్రదేశ్ తరుపున పాల్గొంది. జిల్లాలోని నందిగామ మండలంకు చెందిన ఆనందపురం గ్రామం రంజిని స్వస్థలం.

2

**వాక్ ఇన్ ఇంటర్వ్యూలు వాయిదా :** డా. బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో అధ్యాపక ఖాళీలను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేసేందుకు మార్చి 21న నిర్వహించ తలపెట్టిన వాక్ ఇన్ ఇంటర్వ్యూలు వాయిదా వేశారు. యూనివర్సిటీలోని 16 విభాగాల్లో 25 అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఖాళీలతో పాటు ఫిజికల్ ఎడ్యుకేషన్‌లోని ఒక అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టు భర్తీ కోసం మార్చి 15వ తేదీన డా. బిఆర్‌ఏయూ ప్రకటన జారీ చేసింది. అయితే 2024 సాధారణ ఎన్నికల కోసం ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ ను ప్రకటించడంతో ఈ ఇంటర్వ్యూల్ని వాయిదా వేసినట్లు రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొత్తంగా పూర్తి అయిన తర్వాత ఈ ఇంటర్వ్యూలకు తేదీలను మరలా ప్రకటిస్తామని ఆమె తెలియజేశారు.

### 3 ‘డయల్ యువర్ యూనివర్శిటీ’ కార్యక్రమం :

డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వ విద్యాలయం ప్రతీ నెల నిర్వహించే ‘డయల్ యువర్ యూనివర్శిటీ’ కార్యక్రమం ఏప్రిల్ 6వ తేదీన (శనివారం) జరుగుతుంది. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల మధ్య ఈ కార్యక్రమం జరుగనుంది. అకడమిక్ అంశాలకు సంబంధించి సందేహాలు నివృత్తి చేసేందుకు సూచనలు అందించేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాలల ప్రతినిధులు నేరుగా 82478 61919 నెంబర్‌కు ఫోన్ చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు.

### 4 సెపక్ తక్రా పోటీలలో

మార్చి 17 నుంచి 20వ తేదీ వరకూ రాయలసీమ యూనివర్శిటీ (కర్నూలు) లో జరిగిన సెపక్ తక్రా పురుషుల విభాగపు ఆల్‌ఇండియా అంతర్ ‘వర్శిటీ క్రీడా పోటీల్లో డా. బిఆర్‌ఏయూ జట్టు పాల్గొని తుది దశ వరకూ క్రీడా పటిమను ప్రదర్శించింది. ఈ జట్టుకు కోచ్‌గా జి. అర్జున రెడ్డి వ్యవహరించారు. ‘వర్శిటీ స్పోర్ట్స్ డీన్ డా. యు. కావ్య జోత్స్న పర్యవేక్షణలో పీడీలు డా. ఎం. శ్రీనివాస్, డా. ఎ. భాస్కర్‌లు ఈ జట్టును ఎంపిక చేశారు.

Printed and Published by Prof. P.Sujatha, Registrar, Dr.BRAU-SKL.
Editorial Members: 1. Dr. R.Tirupathi Rao, Co-ordinator, Dept.of JMC. 2. Dr. G.L.V. Prasada Rao, Co-ordinator, Media Relations, Dr.BRAU-SKL.